www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024
5
తూర్పుగోదావరి

జిల్లాకు చేరుకున్న షర్మిలారెడ్డి

ప్రజాశక్తి - చాగల్లు, నల్లజర్ల

ఎపి పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిలారెడ్డి గురువారం రాత్రి జిల్లాకు చేరకున్నారు. శుక్రవారం కొవ్వూరు నియోజకవర్గ చాగల్లులో నిర్వహించే రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి ఆమె జిల్లాకు చేరుకున్నారు. నల్లజర్లలోని ప్రియాంక కన్వెన్షన్ హాల్లో బస చేశారు. రచ్చబండను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అరుగుల అరుణకుమారి పిలుపునిచ్చారు. చాగల్లు గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆశాలపై సర్కారు నిర్బంధం

- ఎక్కడికక్కడ అరెస్టులు, పోలీస్‌స్టేషన్లకు తరలింపు
- మరి కొందరి గృహనిర్బంధం
- సర్కారు తీరుపై నిరసనలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

'చలో విజకవాడ'కు బయలుదేరిన ఆశావర్కర్లను పోలీసులను ప్రయోగించి జగన్ ప్రభుత్వం ఎక్కడికక్కడ అడ్డుకుంది. అర్ధరాత్రులు అక్రమంగా అరెస్టు చేసి, నిర్బంధాలకు గురిచేసింది. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26చెల్లించాలని, యాప్స్ పేర పెంచిన పని భారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం ఉద్రిక్తలకు దారితీసింది. బుధవారం తెల్లవారు జాము నుంచే సచివాలయ పోలీసులు ద్వారా ఆశాల ఇళ్లకు వెళ్లి పోలీసు స్టేషన్లకు తరలించారు. రైల్వే స్టేషన్లలో, బస్ స్టేషన్లలో ఎక్కడికక్కడ నిర్బంధించారు. ఉదయం ఏడు గంటలకు అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు కళ్యాణ మండపాల్లో, పోలీస్ స్టేషన్లలో విజయవాడ వెళ్లే ట్రైన్స్ అన్ని వెళ్లిపోయేవరకూ నిర్బంధించారు. అర్ధరాత్రి టికెట్టు కొనుక్కుని ఆర్‌టిసి బస్సులు ఎక్కిన ఆశాలను సైతం రామచంద్రాపురం, ఏలూరు, వడ్డేశ్వరం వద్ద బలవంతంగా దింపి స్థానిక స్టేషన్లకు తరలించారు. జిల్లాలో అన్ని మండలాల్లో ప్రభుత్వ నిర్బంధాన్ని ప్రశ్నిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శ్యామల సెంటర్లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సుందర్‌బాబు, బి.రాజులోవ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత వాటిని విస్మరించారన్నారు. హామీలు అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని అడగడానికి వెళ్లిన వారిపై జగన్మోహన్ రెడ్డి అసలు రూపం చూపిస్తున్నారని విమర్శించారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాల్సిందిపోయి అధికారులు, పోలీసులను ఉపయోగించి అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, వేధింపులకు దిగడదం శోచనీమయన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతున్నవారిపై దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా ఆశాల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్-ఎస్.మూర్తి, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.రాంబాబు, ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రాణి, జయలక్ష్మి, లక్ష్మీదుర్గ, అనూష, రూప, హవేలా, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నిర్బంధాలు, అక్రమ అరెస్టులపై రాజమహేంద్రవరంలో నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, ఆశావర్కర్లు

దేవరపల్లిలో తెల్లవారుజామున ఆశాలను అడ్డుకుంటున్న పోలీసులు

తాళ్లపూడిలో చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లనీయకుండా ఆశావర్కర్ల యూనియన్ నాయకులు, ఆశాలను పోలీసులు గహనిర్బంధం చేశారు. యూనియన్ మండల నాయకులు సుధారాణి, రాఘవలకు నోటీసులిచ్చారు. కొంతమంది కార్యకర్తలు ముందుగా తరలి వెళ్లడంతో వారిని కొవ్వూరు తదితర ప్రాంతాల్లో అదుపులోకి తీసుకున్నారు.

గోపాలపురం : ప్రజా ఉద్యమాల్ని అణగదొక్కాలని చూస్తే గత పాలకులకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.భగత్ హెచ్చరించారు. గురువారం ఆశా వర్కర్లను అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండంచారు. గోపాలపురం పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఆశావర్కర్లను పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద ఆశాలు నిరసన వ్యక్తం చేశారు. భగత్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా నిర్బంధాలపైనే దృష్టి పెడుతుందన్నారు. పాదయాత్రల పేరుతో అధికారంలోకి వచ్చి హామీలను విస్మరించారన్నారు. రాజ్యాంగబద్ధమైన నిరసన హక్కును కాలరాయడం దుర్మార్గమన్నారు. ఆశాలు చేస్తున్న వెట్టిచాకిరి ప్రభుత్వానికి ఎందుకు కన్పించట్లేదన్నారు.

దేవరపల్లి : ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు. వారిని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.భగత్, సిఐటియు మండల అధ్యక్షులు టిపి.లక్ష్మి పరామర్శించారు. అక్రమ అరెస్టులను ఖండించారు. వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడం చేతగాక ముందస్తుగా నిర్బంధించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నమనేని సత్యనారాయణ, కె.రత్నాజీ, ఐ.శ్రీనివాస్, ఎం.మోహన్‌కళ్యాణ్ ఆశా యూనియన్ నాయకులు ఎం.వెంకటలక్ష్మి, కె.బుజ్జమ్మ, టి.భారతి, ఎం.సరోజిని పాల్గొన్నారు.

పెరవలి : మండలం వివిధ గ్రామాల నుండి గురువారం చలో విజయవాడ కు 5ఆటోల్లో వెళుతున్న ఆశ వర్కర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ ఎజిఎస్.మూర్తి తెలిపారు

రైతులకు అందని సున్నా వడ్డీ

రెండేళ్లుగా బ్యాంకు ఖాతాలకు జమకాని నగదు
అన్నదాతలకు తప్పని ఎదురుచూపులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో రైతులు సున్నా వడ్డీ కోసం రెండేళ్లుగా ఎదురు చూస్తున్నారు. గత ఖరీఫ్‌లో అకాల వర్షాలు, తుపాను కారణంగా రైతులు నష్టపోయిన విషయం విధితమే. తాజాగా రబీ సీజన్ ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా సంస్థాగత రుణాలు అందించడం, పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ ఆర్థిక వెసులుబాటు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ సున్నావడ్డీ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. తూర్పుగోదావరి జిల్లాలో రెండేళ్లుగా వడ్డీ మాఫీ డబ్బులు అందకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రుణం సకాలంలో చెల్లించినా, వడ్డీ డబ్బులు జమ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రైతులకు సున్నావడ్డీ రాయితీ తక్షణమే జమయ్యేది. వైసిపి అధికారంలోకొచ్చిన తర్వాత రెండేళ్లుగా సున్నా వడ్డీ రాయితీ సకాలంలోనే అందించింది. అనంతరం దీనికి బ్రేకులు వేసింది. ఎన్నికల ముందు అధిక మొత్తంలో రైతులకు సాయం చేస్తామంటూ సిఎం జగన్ ప్రకటించారు. అధికారంలోకొచ్చిన తర్వాత రూ.లక్షకు కుదించారు. ఏటా వడ్డీ చెల్లించి రైతులను ఆదుకోవాల్సి ఉండగా కేంద్రం ఇచ్చే రాయితీతో సరిపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మభ్యపెడుతోంది.



2019-20లో జిల్లాలో 14,190 మంది రైతులకు రూ.2.74 కోట్లు, 2020-21లో 19,993మంది రైతులకు రూ.5.01 కోట్లు చెల్లించినట్లు జిల్లా వ్యవసాయశాఖ గణాంకాలు చెబుతున్నాయి. సున్నావడ్డీ రాయితీ 2022, 2023 సీజన్లకు సంబంధించి సుమారు 50 వేల మందికి పైగా రైతులకు రూ.25కోట్లు బకాయిలు ఉన్నాయి. రూ.లక్ష లోపు పంట రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన రైతులకు ఈ వడ్డీ మాఫీ వర్తిస్తుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రాయితీ కిసాన్ క్రెడిట్ కార్డు పథకం నిబంధనలకు అనుగుణంగా అర్హత ప్రమాణాలు విధించారు. ఆ మేరకు రైతుల బ్యాంకు ఖాతాలకు ఏటా పంట సీజన్ ముగిసే సమయానికి ఇవి జమకావాలి. పంట రుణాలపై సున్నావడ్డీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నాలుగు శాతం వడ్డీ చెల్లించాలి. ఇలానే రూ.3లక్షల లోపు రుణం తీసుకుని ఏడాదిలోగా చెల్లిస్తే ప్రామ్ట్ రీపేమెంట్ సున్నావడ్డీ పేరుతో కేంద్ర ప్రభుత్వం వెంటనే వారి ఖాతాలో మూడు శాతం నగదు జమ చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సకాలంలో చెల్లించడం లేదని రైతులు వాపోతున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత రైతులకు ఉపయోగపడే అనేక పథకాలకు మంగళం పలికింది. కేవలం రైతు భరోసా అందించి తమది రైతు ప్రభుత్వం అని ప్రచార చేసుకుంటోంది. అయితే ఆచరణలో పూర్తి భిన్నంగా వ్యవహరిస్తోందని రైతులు వాపోతున్నారు.

జాబితాను పంపించాం...

జిల్లాలో 2022-23 వార్షిక సంవత్సరానికి సంబంధించి బకాయిలు ఉన్నాయి. 2020, 2021లో సుమారు రూ.7.75 కోట్లు ప్రభుత్వం సున్నా వడ్డీ రుణాలు అందజేసింది. 2022-23 జాబితాను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించాం. త్వరలోనే జమయ్యే అవకాశం ఉంది.

- ఎస్.మాధవరావు,
జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, తూర్పుగోదావరి

వేలం నిర్వహిస్తున్న అధికారులు

ఆలయ భూముల కౌలుకు వేలం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం వెంకటేశ్వరస్వామి, పెరుమాళ్లరెడ్డి సత్రం, సుబ్రహ్మణ్వేరసామి ఆలయాలకు సంబంధించిన భూములకు ఏడాది కౌలుకు వేలం నిర్వహించామని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎ.సృజన్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వేలం ప్రక్రియ కొనసాగింది. 2024-25 సంవత్సరానికి వెంకటేశ్వరసామి ఆలయానికి సంబంచి 54.12 ఎకరాలకు రూ.8,75,500, పెరుమాళ్లరెడ్డి సత్రం భూములు 20.92 ఎకరాల రూ.2,38,500, సుబ్రహ్మణ్వేరస్వామి ఆలయానికి చెందిన 10.77 ఎకరాలు రూ.1,12,000కు వేలం ఖరారైందన్నారు. వేలం ద్వారా రూ.12.26 లక్షల ఆదయారం చేకూరిందన్నారు. 35 మంది రైతులు పాటలో పాల్గొనగా 14 మంది రైతులు భూములు దక్కించుకున్నట్లు తెలిపారు. గత ఏడాది కంటే రూ.2లక్షలు అదనంగా ఆదాయం సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒ కె.నాగరాజు, రైతులు కూసం రామ్మోహన్ రెడ్డి, మద్దిపాటి సత్య నాగేంద్ర, ఈగల అబ్బులు, జగత అరవాలరావు, వల్లభనేని బాపినీయుడు, ముల్లంగి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలను ఎంఎల్‌ఎ అమ్ముకున్నారంటూ ధర్నా

ప్రజాశక్తి - బిక్కవోలు

బిక్కవోలు మండలంలో స్థానిక వైసిపి నాయకుల సహకారంతో అనర్హులకు ఇళ్ల పట్టాలను ఎంఎల్ఎ అమ్ముకున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. బిక్కవోలు తహశీల్దార్ కార్యాలయం వద్ద అర్హులందరికీ ఇళ్ల పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. తొలుత బిక్కవోలులో టిడిపి కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు పాదయాత్ర చేపట్టారు. ధర్నా అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో కార్యాలయం ఇన్‌ఛార్జికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీలో పెద్ద కుంభకోణం దాగి ఉందన్నారు. బిక్కవోలులో 180 మంది, బలభద్రపురం గ్రామంలో 140 మందిని ఏ కారణం లేకుండా అనర్హల జాబితాలో చేర్చారన్నారు. బిక్కవోలు గ్రామంలో 1,100 మందికి మాత్రమే ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. వీరంతా స్థానికేతరులు, అనర్హులు అని అన్నారు. వీరి నుంచి రూ.13 కోట్ల వరకూ వసూలు చేశారన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ నిర్వహించాలన్నారు. గత తహశీల్దార్ రాత్రికి రాత్రికి గుట్టు చప్పుడు కాకుండా 120 పట్టాలు పంపిణీ చేసి బదిలీపై వెళ్లిపోయారన్నారు. టిడిపి అధికారంలోకొచ్చిన తర్వాత లబ్ధిదారులందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి చిట్టిబాబుచౌదరి, తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి త్రిమూర్తులు, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షులు రామచంద్రరావు, మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యానిర్వాహక కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి, నాయకులు రామారావు, రమేష్, సిద్దు, మధు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న టిడిపి నాయకులు, లబ్ధిదారులు

బహుమతులు అందిస్తున్న డిపో మేనేజర్ రామన్న, నాగేంద్ర

ప్రయాణికులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం డిపో బస్సుల్లో ప్రయాణం చేసిన ప్రయాణికులకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి బహుమతులను ప్రదానం చేశారు. గోకవరం శ్రీలక్ష్మి సాయి జ్యూయలర్స్ అధినేత పి.నాగేంద్ర ఆర్థిక సహాయంతో సమకూర్చిన బహుమతులను డిపో మేనేజర్ యు.రామన్న ఆధ్వర్యంలో గురువారం ప్రదానం చేశారు. మొదట బహుమతిగా వేటుకురుకు చెందిన డి.రోశయ్య, కు రెండవ బహుమతి రంపచోడవరం గ్రామానికి చెందిన ఎం.రామారావు, మూడవ బహుమతి కొత్తపల్లి గ్రామానికి చెందిన పి.సుమంగళి అందుకుఆన్నరు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ప్రయాణికులు టికెట్‌పై పేరు, ఊరు, ఫోన్ నంబర్ రాసి బస్‌లో పెట్టిన బాక్స్‌లో వేయాలన్నారు. ఆర్‌టిసి బస్సులో ప్రయాణం సురక్షితమన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ అడ్డాల అప్పారావు, హెడ్ కానిస్టేబుల్ మంగ రాజు, యూనియన్ నాయకులు పి.లక్ష్మణ్, మేడా మురళి శ్రీనివాస్, సత్యం, ప్రయాణికులు పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

విశ్రాంత ఉద్యోగులకు పిఆర్‌సి, డిఆర్ ఇతర బకాయిలు వెంటనే చెల్లించానలి ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి సూర్యప్రకాశరావు డిమాండ్ చేశారు. దేవరపల్లి విశ్రాంత ఉద్యోగుల భవనంలో పప్పు వెంకటరామారావు అధ్యక్షతన గురువారం జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 29 లోపు విశ్రాంత ఉద్యోగులందరూ లైఫ్ సర్టిఫికెట్లను ట్రెజరీ కార్యాలయంలో అందించాలన్నారు. అనంతరం సీనియర్ పెన్షనర్ మట్టపర్తి నాగరత్నంను ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అలీసాహెబ్, ఆచంట జగన్నాథం, సింహాద్రి నాగేశ్వరరావు, వీరవల్లి శేషమణి, లిల్లీ విజయ, వజ్రం, బేబీ సరోజినీ, నాగమణి, మాధురి, నీలిమ తదితరులు పాల్గొన్నారు

నాగరత్నంను సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

అదనపు ట్యాంకుల నిర్మాణానికి నిధులు కోసం సిఎంకు వినతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలోని 11 గ్రామాల ప్రజలకు తాగునీటి కోసం అదనపు ట్యాంకులు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ముఖ్యమంత్రిని ఆయన వ్యక్తిగతంగా కలిసి కొవ్వూరు నియోజకవర్గంలోని సమస్యలతో పాటు తాళ్లపూడి మండల సమస్యలను వివరించారు. తాళ్లపూడి మండలంలోని ప్రజలకు ప్రక్కిలంక గ్రామంలో గల రక్షిత మంచినీటి పథకం ద్వారా శుద్ధి చేసిన గోదావరి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఈ నీటిని నిల్వ చేసేందుకు ప్రత్యేక ట్యాంకులు లేని కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

కడియం ఇఒపిఆర్‌డిగా విక్టర్‌బాబు

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం ఇఒపిఆర్‌డిగా విక్టర్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలో పనిచేశారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన ఇఒపిఆర్‌డి వైవిఎస్ఎస్.లక్ష్మి చింతలపూడికి బదిలీపై వెళ్ళారు. తొలుత ఆయన ఎంపిడిఒ మనోజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ కార్యదర్శులు బి.శిరీష, కె.రాజశేఖర్, ఆర్.వెంకటలక్ష్మీదేవి, బి.సరోజ, కె.విజయరాజు, బి.తాతారావు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

కార్టూ'నిజం'



వాళ్లేమో నిధుల కోత, వీళ్లేమో పథకాల్లో కోత... ఎన్నికల్లో ఓటుతో ఊచకోత కోస్తే గానీ... లాభం లేదురా!!!

విద్యుత్ వాడకంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - చాగల్లు

చాగలు గ్రామ రైతులతో గురువారం కరెంటు ఆఫీస్ వద్ద అగ్రికల్చరల్ ఆఫీసర్, అసిస్టెంట్స్‌కు విద్యుత్ వాడకం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల విద్యుత్ శాఖ అధికారి సుంకర త్రిమూర్తులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించి సచివాలయంలో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. కట్టిన ఎస్టిమేట్స్‌కి తగిన రసీదు పొందాలన్నారు. ప్రతి మోటార్‌కు కెపాసిటర్‌ను బిగించుకోవాలన్నారు. పామాయిల్, కొబ్బరి తోటల్లో విద్యుత్ ప్రమాదాలు జరగక్కుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఉండ్రాజవరం : గ్రామాల్లో లైన్‌మేన్‌లను నియమించాలని పలువురు రైతులు నిడదవోలు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పియుబి.శ్రీధర్‌కు విన్నవించారు. ఎపిఇపిడిసిఎల్ ఆధ్వర్యంలో ఉండ్రాజవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద, డిప్యూటీ ఇఇ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ అవగాహనా సదస్సును రైతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. తమ గ్రామాల్లో లైన్‌మేన్‌ను లేక నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. మండలంలో 15 గ్రామాలకు ఎనిమిది మంది మాత్రమే లైన్‌మేన్‌లు ఉన్నారన్నారు. సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఇఇ మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విద్యుత్ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరాకు అప్లికేషన్, బిల్లుల చెల్లింపు, రిజిస్ట్రేషన్, ఎస్టిమేట్ పేమెంట్ వంటి సేవలు ఇకపై గ్రామ సచివాలయాల్లోనే పొందొచ్చన్నారు. విద్యుత్ మీటర్ల ఏర్పాటుపై అపోహలు పడాల్సిన అవసరం లేదన్నారు. విద్యుత్ వినియోగం పరిశీలనకు మాత్రమే మీటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ కోతలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పాత లైన్ల స్థానంలో నూతన లైన్లను ఏర్పాటు చేశామన్నారు. రూ.3కోట్ల మేర పనులు నిర్వహించామన్నారు. నిడదవోలు, తీపర్రు పొలాల నుంచి తాడిపర్రు మీదుగా సుమారు నాలుగున్నర కిలోమీటర్ల మేర ఉండ్రాజవరం వరకు హై టెన్షన్ లైన్లను ఏర్పాటు చేశామన్నారు. సిబ్బంది కొరత సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎఇఇ ఎన్.దొరబాబు, జెఇ సుమన్, విద్యుత్ శాఖ సిబ్బంది, లైన్‌మెన్సు పాల్గొన్నారు.

తాళ్లపూడి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇ వీరభద్రరావు మాట్లాడారు. విద్యుత్ కొత్త కనెక్షన్ కోసం సచివాలయాల ద్వారానే దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఎడిఎ ఆచార్యులు మాట్లాడుతూ కొత్త కనెక్షన్ల జాప్యంపై ఆయా ప్రాంతాల జిఎల్‌ఎంలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎఇ సిహెచ్.వెంకట్రావు, అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షులు పోసిన శ్రీకష్ణదేవరాయలు, ఎపి వేజ్ బోర్డు సభ్యులు పుప్పాల వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డిఇఇ

పల్ల వెంకన్న నర్సరీలో నటుడు శ్రవణ్

ప్రజాశక్తి-కడియం

తెలుగు చిత్ర సీమలో సంచలన నటుడు శ్రవణ్ రాఘవేంద్ర గురువారం కడియం పల్ల వెంకన్న నర్సరీని సందర్శించారు. ఆయనకు నర్సరీ డైరెక్టర్ పల్ల వినయ్ ఘనంగా స్వాగతం పలికారు. నర్సరీని కలియ తిరిగి పలు మొక్కలను పరిశీలించారు. దేశ, విదేశీ మొక్కలతో కడియం నర్సరీలు శోభామయంగా ఉన్నాయన్నారు. టాలీవుడ్ దిగ్గజ నటులు చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ, వెంకటేష్, ప్రభాస్, రామ్‌చరణ్ వంటి టాప్ టెన్ హీరోల చిత్రాల్లో ఆయన ప్రధాన పాత్రలు పోషించారు. బిర్లా చిత్రం నుండి బాహుబలి వరకు హీరో ప్రభాస్‌తో నటించిన శ్రవణ్‌కు విభిన్న నటునిగా టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంది. అటువంటి నటుడు శ్రవణ్ తన మిత్రబృందంతో కలిపి పల్ల వెంకన్న నర్సరీని తిలకించారు.

సినీనటుడు శ్రవణ్‌కు స్వాగతం పలుకుతున్న నర్సరీ డైరెక్టర్ వినయ్

నేరాలు ఘోరాలు

స్వాధీనం చేసుకున్న బియ్యంతో అధికారులు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని పీడీఎస్ రైస్‌ను విజిలెన్స్ అండ్ సివిల్ సప్లై అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. స్థానిక గోకవరం రోడ్డు వైపు వాహనాల్లో పీడీఎస్ రైస్‌ను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో గురువారం తెల్లవారుజామున విజిలెన్స్ మరియు సివిల్ సప్లై అధికారులు స్థానిక పోలీసులతో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బావి శెట్టి కనకరాజు అనే వ్యక్తి 54 ప్లాస్టిక్ బస్తాలలో పిడిఎస్ రైస్‌ను ఒక వాహనంలో తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అలాగే జొన్నాడ గ్రామానికి చెందిన నల్లమశెట్టి లక్ష్మణరావు అనే వ్యక్తి 20 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గోనేడ నుంచి గోకవరం వైపు తరలిస్తుండగా అతనిని అధికారుల అదుపులోకి తీసుకున్నారు. వీరిపై వీరిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎస్ఐ ఎం.జనార్ధన్‌రెడ్డి, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ జిఎంఎం.కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాడుతున్న 8 మంది అరెస్టు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని దుళ్ల-మురమండ పుంత రోడ్డులోని ఈడుపుగంటి జగ్గారావు నర్సరీలో పేకాట శిబిరంపై గురువారం అర్ధరాత్రి దాడి చేసి 8 మందిని అరెస్టు చేశామని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. వీరంతా దుళ్ల గ్రామానికి చెందిన వారని తెలిపారు. వారి నుంచి రూ.16,240 నగదు, ఎనిమిది సెల్ ఫోన్లు, నాలుగు బైకులు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, ఉపేక్షించబోమని, అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో స్టేషన్ నైట్ ఇన్‌ఛార్జి సిహెచ్.వెంకటరమణ స్టేషన్, సిబ్బంది పాల్గొన్నారు.

9 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - కడియం

కడియం గ్రామం, ప్రధాన కాలువ గట్టు, దొరయ్య రైస్ మిల్లు ఎదురుగా అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తిని గురువారం అరెస్టు చేశామని సిఐ బి.తులసీధర్, ఎస్ఐ అష్పాక్ తెలిపారు. అతని నుంచి రూ.1,200 విలువైన 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

సారా కేసులో మహిళకు రిమాండ్

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లులో సారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి కోర్టులు హాజరుపర్చగా 14 రోజులు రిమాండ్ విధించాని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. చాగల్లు-పసివేదల రోడ్డులో మట్ట మంగ అనే ఆ మహిళ వద్ద ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నా మన్నారు. నిడదవోలు కోర్టులో హాజరపరచగా రిమాండ్ విధించాని తెలిపారు. ఆమెను రాజమహేంద్ర వరం సెంట్రల్‌జైలుకు తరలించారన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

యాదవోలు గోపాలపురం రోడ్డులో సబ్ స్టేషన్ రోడ్డు లోపల గల జీడిమామిడి తోటలో యాదవోలు చెందిన చిలకా వెంకటేశ్వరరావు(48) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. క్యారేజీ తీసుకుని వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో మృతుని కుమారుడు సాయిరాం తోటలోకి వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సిఐ కె.రామకృష్ణ, ఎస్ఐ కె.శ్రీహరిరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

నేడు సైన్స్ కళాజాతా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నేషనల్ సైంటిఫిక్ టెంపర్ క్యాంపెయిన్‌లో భాగంగా నగరంలోని రాజమహేంద్రి మహిళా కళాశాల ఆవరణలో ఈ నెల 9నఉదయం 10 గంటలకు సైన్స్ కళాజాతాను నిర్వహిస్తున్నామని జెవివి జిల్లా అధ్యక్షులు ఎం.మల్లికార్జునరావు, జిల్లా కార్యదర్శి వై.పైడియ్య, కోశాధికారి ఎన్.రవిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాటలు, సైన్స్ నాటికలు, లఘు నాటికలు, నృత్యాలు, మ్యాజిక్ ప్రదర్శన వంటి అంశాలు ఉంటాయి. ప్రజల్లో మూఢ నమ్మకాలు తొలగించేందుకు, సైన్సు పట్ల అవగాహన పెంచేందుకు జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 2వేల కిలోమీటర్ల కలుపుతూ శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు కళాజాతాలు జరుగుతున్నాయన్నారు. విజ్ఞాన శాస్త్ర అభిమానులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కోరారు.

డిఎ వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - బిక్కవోలు

ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం వెంటనే విడుదల చేయాలని ఎస్‌టియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం బిక్కవోలులో ఎస్‌టియు మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. ముఖ్యఅతిథిగా లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా నాగసూరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ద్వారంపూడి సురేందర్ కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు.

వెంకన్నకు రూ.6.10లక్షల ఆదాయం

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి హుండీల ద్వారా రూ.6,10,905 ఆదాయం సమకూరిందని దేవస్థానం కార్యనిర్వాహక అధికారి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులు సమక్షంలో హుండీల ఆదాయాన్ని లెకించారు. 5 నెలలు 10 రోజులకు ఈ ఆదాయం సమకూరింది. తంటికొండ ఇండియన్ బ్యాంక్ ఇబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు

కడియంలో పేకాట శిబిరాలు

- సకల సదుపాయాలతో నిర్వహణ
- నిర్వాహకునికి రాజకీయ అండదండలు?
- పలు శిబిరాలపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి - కడియం

కడియం మండలంలో ఏ మూల చూసినా పేకట శిబిరాలు వెలుస్తున్నాయి. ఇటీవల కాలంలో పోలీసులు పేకాట శిబిరాలపై దాడులను ముమ్మరం చేసినా.. ఏదొక మూల సాగుతూనే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. మండలానికి చెందిన అధికార పార్టీ నాయకుడే ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్టు సమాచారం. వృత్తి రాజకీయం అయినా ప్రవృత్తి జూదాలుగా చెబుతున్నారు. నిమిషానికో ఫొటో, గంటకో పోస్ట్‌తో నిత్యం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంటాడు. ఇటీవల జరిగిన సంక్రాంతి వేడుకల్లో మండల కేంద్రానికి కూత వేటు దూరంలో 'కోడిపందేలు' నిర్వహించాడు. మండలంలో మొట్టమొదటిసారిగా సకల సదుపాయాలు, అధునాతన టెక్నాలజీతో, చూపరులకు ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేసి మరీ పందేలు నిర్వహించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. కోడిపందేల మాటున ప్రత్యేక పేకాట శిబిరాలను సైతం ఏర్పాటు చేసినట్టు వినికిడి. ఇక గుండాట బోర్డులు విషయం సరేసరి. చాలామంది యువత "గుండుసున్నాలు" గా మిగిలిపోగా, ఆయన అనుచరులు మాత్రం కోస మాంసంతో 'విందు' ఖరీదైన "మందు"లతో శిబిరాల వద్దనే మూడు రోజులు జాలీగా గడపేసారని ప్రత్యక్ష సాక్షుల కథనం.

మండలంలోని మురమండ గ్రామ శివారు రహస్య ప్రాంతంలో ఈ నెల3వ తేదీ తెల్లవారుజామును పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కడియం పోలీసులకు సమాచారం అందింది. పేకాట శిబిరంపై దాడి చేయగా కడియపులంకకు చెందిన ఇద్దరు, నిడదవోలు చెందిన ఒకరు పట్టుబడ్డారు. మరో ఐదుగురు పరారయ్యారు. వీరిలో ఒకరు నిడదవోలుకు చెందిన వారు కాగా, నలుగురు కడియం గ్రామానికి చెందిన

పేకాట శిబిరం వద్ద స్వాధీనం చేసుకున్న నగదు, మొబైళ్లు, బైకులు, అరెస్టయిన నిందితులు

వారుతున్నారు. అంతేకాకుండా వీరు నలుగురు పేకాట ఆడటంతో పాటు, శిబిరాలు నిర్వహిస్తుంటారని ప్రాథమికంగా తేలి నట్లు కడియం పోలీసులు గుర్తించారు. ఈ దాడుల్లో ఒక ఖరీదైన కారు, ఒక ఆటో, రెండు మోటార్ సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్ లతో పాటుగా, రూ.5,580 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఖరీదైన కారుల్లో వచ్చి పేకాడుతున్న వారి నుంచి తక్కువ మొత్తంలో మాత్రమే నగదు దొరకడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా గురువారం సైతం పోలీసులు దుళ్ల గ్రామంలో దాడులు నిర్వహించి ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేశారు.

కడియం గ్రామానికి చెందిన సాకా పట్టాభి పేకాడుతూ పరారైనట్లు, పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలుపుతున్నారు. కడియం గ్రామానికి చెందిన శాకా పట్టాభి తన అనుచరులతో ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల నుండి పేకాటరాయుళ్ళను ఈ ప్రాంతానికి రప్పించి, రహస్యంగా పేకాట శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని స్థానిక నాయకుల బహిరంగ వాదన. పోలీసులు సైతం దీనిపై ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు సమాచారం. మండలంలో ఇప్పటికే మండలంలో గంజాయి మూలాలు కనిపించాయి. పలువరు గంజాయి తాగుతూ పోలీసులకు పట్టుబడిన ఘటనలు ఉన్నాయి. దీనికి తోడు పేకాట శిబిరాలు కూడా వెలియడంతో యువత పెడదోవ పట్టే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దీనిపై కడియం సిఐ బి.తులసీధర్‌ను వివరణ కోరగా శాకా పట్టాభి పేకాట శిబిరం నుంచి పరరాయ్యాడన్నారు. అతనిపై కేసు నమోదు చేశామని, త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. పట్టాభిపైన కడియం పోలీస్ స్టేషన్‌లో రెండు పాత కేసులు ఉన్నాయన్నారు. అలాగే రాజానగరం పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులున్నట్లు తెలిసిందన్నారు. పూర్తి వివరాలు సేకరించి నిర్ధారిస్తామన్నారు. ఆలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా విచారిస్తామన్నారు. పట్టాభిపై నిఘా ఉంచుతామని, అతని కార్యకలాపాలపై దృష్టి పెడతామన్నారు. కేసులను బట్టి అవసరం మేరకు ఛార్జిషీట్ సిద్ధం చేసి కఠిన చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. యువత భవిష్యత్‌ను, జీవితాలను దష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా, గౌరవంగా జీవించాలన్నారు. ఒక్క పట్టాభి మాత్రమే కాదని ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఎంతటి వారైనా ఉపేక్షించ బోమని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మోడీ విధానాలు దేశానికి ప్రమాదకరం

- 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి
- రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలు దేశ ప్రజానీకానికి ప్రమాదకరమని పలు వురు హెచ్చరించారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వ రావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్తా రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎస్. శ్రీనివాస్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు రాజబాబు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరి రాజబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలు రైతుల పాలిట ఉరి తాడులుగా మారుతున్నాయన్నారు. ఐదేళ్ల కాలంలో 3 లక్షల మంది రైతులు దేశవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు పరిశ్రమల్లో సంపద సృష్టించే కార్మికులను ఏ హక్కులు లేని బానిసలుగా మార్చాయన్నారు. కేంద్ర, రాష్ట్ర సంస్థల్లో 23 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నా దేశంలో యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారారని అన్నారు. ప్రతిరోజు దేశంలో మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యాలుగా మారాయని, దళితులను, గిరిజనులను, మైనారిటీలను రెండవ తరగతి

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎస్ శ్రీనివాస్

పౌరులుగా మార్చేందుకు బిజెపి ఐటి సెల్, మోడీ భజన చేసే మీడియాలో కుట్రలు సాగిస్తున్నాయని అన్నారు. 90 శాతం వ్యవసాయ భూముల్లో కౌలు రైతులు అర్ధ బానిసలుగా పని చేస్తున్నారని, ప్రభుత్వాలు ప్రకటించే రైతు పథకాలు ఏవి కూడా కౌలు రైతులకు చేరటం లేదని విమ ర్శించారు. మోడీ తీసుకొచ్చిన జిఎస్‌టి వల్ల ప్రతిరోజు ధరలు పెరుగుతున్నాయని, నిత్య వసరాలు సామాన్యులకు అందుబాటులో లేని కారణంగా పౌష్టికాహారం లోపంచి ఆకలి చావులు పెరిగాయని తెలిపారు. ఎన్నడూ లేనంతగా భారతదేశంలో పేదరి కం పెరిగిందని, వీటిని పరిష్కరించలేక మోడీ రాముడి వెనుకాల దాక్కొంటూ, భావోద్వే గాలను ముందుకు తెస్తున్నారని విమర్శం చారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్‌లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మికులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రమణమ్మ, నగర కార్యదర్శి జ్యోతి, ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగాల ఈశ్వరరావు, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు కళ్ళ నాగేశ్వరరావు, సత్యన్నారాయణ, ఎఐఎఫ్‌టియు ఉభయగోదావరి జిల్లాల ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జుత్తుగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ నుంచి చెక్కును అందుకుంటున్న బాధిత కుటుంబం

బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీల కార్యకర్త కోలా మణికంఠసాయి ఇటీవల ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బివిఎస్ఎన్.ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన జనసేన కార్యాలయం సిబ్బందితో మాట్లాడి బీమా సొమ్ము వచ్చేలా కృషి చేశారు. జనసైనికుడి కుటుంబ సభ్యులు ఇదే విషయాన్ని మండల అధ్యక్షులు పిప్పర రవి, జనసేన -టీడీపీ సమన్వయ కర్త, బిసి నాయకులు పాలా వీరాస్వామి మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు. మతి చెందిన జనసైనికుడి తల్లితండ్రులు కోలా వెంకట శ్రీనివాసు, పార్వతిలకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రూ.5 లక్షల చెక్కును అందించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సాయి తండ్రి మాట్లాడుతూ తమకు సాయం అందించిన పవన్‌కళ్యాణ్‌కు, జిల్లా అధ్యక్షులు కొటికలపుడి చినబాబు, నియోజకవర్గ సమన్వయకర్త బివిఎస్ఎన్.ప్రసాద్, మండల అధ్యక్షులు పిప్పర రవి, క్రియాశీల వాలంటీర్ నల్లాకులవారి పాలెం ఉప సర్పంచ్ కోలా శ్రీను, గ్రామ అధ్యక్షుడు కోపెల్ల నాని, పట్టాభి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

ప్రజాశక్తి - చాగల్లు

రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలోని చాగల్లు గ్రామ పంచాయతీలో ఉన్న 15 పోలింగ్ కేంద్రాలను ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ ఎం.సావిత్రమ్మ గురువారం పరిశీలించారు. సామన్య తనిఖీల్లో భాగంగా అన్ని పోలింగ్ బూత్‌లను పరిశీలించామని ఎంపిడిఒ తెలిపారు. వారి వెంట ఎన్నికల సిబ్బంది తదితరులున్నారు.

నూతన అధికారులను కలిసిన నాయకులు

ప్రజాశక్తి - కడియం

ఇటీవల కడియం మండల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ బి.రమాదేవి, మండల అభివృద్ధి అధికారి జి.రాజ్‌మనోజ్‌లను జెసిఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి ఆధ్యర్యంలో పలువురు నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి అభినందనలు తెలిపారు. వైసిపి నాయకులు సాపిరెడ్డి సూరిబాబు, సాపిరెడ్డి కామేష్, ముద్రగడ ప్రసాద్, దొడ్డా బుజ్జి, ధర్మాసనం వీరభద్రరావు, బుడ్డిగ వీరవేంకట గౌడ్, చింతపర్తి రాంబాబు, గండి రమణ, మండేల బంగారయ్య, నరమామిడి బాలరాజు తదితరులు అధికారులను కలిసిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ తరపున టిక్కెట్ల కోసం దరఖాస్తు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పిసిసి ప్రధాన కార్యదర్శి ఆకుల భాగ్యసూర్యలక్ష్మి, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, పిసిసి సభ్యుడు, రూరల్ ఇన్‌చార్జ్ బాలేపల్లి మురళీధర్ పోటీ చేసే అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశారు. ఈ మేరకు బుధవారం విజయవాడలో కాంగ్రెస్ వార్ రూమ్ ఇన్‌ఛార్జ్ వెంకటేష్‌ని కలిసి దరఖాస్తులను అందించారు. బాలేపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెన్నంటి నడుస్తూ బలోపేతానికి కృషి చేస్తున్నానని, ఎఐసిసి, పిసిసి బాధ్యత అప్పగించినా సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీని ముందుకు తీసుకుని వెళ తున్నట్టు వివరించారు. 2024 ఎన్నికల్లో తనకు రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగేందుకు అవకాశం కల్పించాలని కోరారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గతంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలిగా

దరఖాస్తులను అందిస్తున్న నాయకులు

పార్టీని ముందుకు తీసుకుని వెళ్లానని, ప్రస్తుతం పిసిసి ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నానని తెలిపారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తనకు రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రామకృష్ణారెడ్డి

టిడిపిలో 50 మంది చేరిక

ప్రజాశక్తి - బిక్కవోలు

కొమరిపాలెంలో 50 మంది వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో ఇంకా చాలా మంది టిడిపిలో చేరే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వేణుగోపాలరెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి డివిఆర్, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ వెంకటరామారెడ్డి, ఎంపిటిసి మాజీ సభ్యులు విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో జగనన్న పాలవెల్లువ ప్రారంభం

ప్రజాశక్తి- చాగల్లు

మండలంలోని చిక్కాల, కలవలపల్లి, ఎస్.ముప్పవరం, చంద్రవరం, నేలటూరు సచివాలయాల పరిధిలో జగనన్న పాల వెల్లువ కేంద్రాలు ఈ నెల 21 ప్రారంభమవుతాయని ఎంపిడిఒ నాతి బుజ్జి తెలిపారు. ఈ మేరకు ఎపిఎం మంగయమ్మ, వెటర్నరీ డాక్టర్లతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఐదు పంచాయతీల కార్యదర్శులకి, డిజిటల్ అసిస్టెంట్లకి, వెల్ఫేర్ అసిస్టెంట్లకి, వెటరినరీ అసిస్టెంట్లక అవగాహన సమావేశం నిర్వహించామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకునేలా అందరికీ అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.

4వ రోజుకు పెన్షనర్ల దీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కనీస పింఛను రూ.9వేలు చేయాలంటూ ఇపిఎఫ్ఒ-95 పెన్షనర్స్ స్థానిక మోరంపూడి జంక్షన్ దగ్గర ఉన్న పిఎఫ్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి 4వ రోజుకు చేరాయి. ఈ నిరసన దీక్షలను ఉదేశించి అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్.మోహనరావు, సోమేశ్వరావు మాట్లాడారు. కనీస పింఛను రు.9వేలు ఇవ్వాలని, భార్య, భర్తలకి వైద్య సదుపాయం కల్పించాలని, డిఎ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సినియర్ సిటీజన్స్ కు రైల్వేలో రాయితీ ప్రయాణం కల్పించాలని, హయర్ పింఛను అమలు చేయాలన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా తమ సమస్యలు పరిష్కారం కోసం దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. 75 లక్షల పెన్షనర్లు ఉన్న వారి కుటుంబ సభ్యులు ఓటు కనీస పెన్షన్ రూ.9వేలు చేసే వారికి మాత్రమే వేస్తామన్నారు.నేటి దీక్షలో హార్లిక్స్ ఫ్యాక్టరీ, గిజిజన కార్పొరేషన్, ఎన్‌పిసిసి, ఆర్‌టిసి, ఎపి పేపర్ మిల్ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారని తెలిపారు. ఈ దీక్షలకు సిఐటియు జిల్లా కోశాధికారి

దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న మోహనరావు

కెఎస్‌వి.రామచంద్రరావు హాజరై మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాన్‌బాబు, జివి.నాగేశ్వరావు, ఎన్‌వి.ఆనంద్, ఎన్.రమణారావు, రామకృష్ణారెడ్డి, గారా గౌరీశ్వరీ, జి.సువర్ణకుమార్, సుబ్బారావు, బలరామరాజు, టిఎస్.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు వాకర్స్, హ్యాండ్ స్టిక్స్ పంపిణీ

ప్రజా శక్తి -రాజమహేంద్రవరం రూరల్

అంగవైకల్యంతో నడవడానికి ఇబ్బంది పడుతున్న రోగులకు వాకర్స్, హ్యాండ్ స్టిక్స్ పంపిణీ చేశామని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ వసుంధరల తెలిపారు. గురువారం బొమ్మూరు ఇవాంజలిన్ హెల్పింగ్ హ్యాండ్స్ లెప్రసీ కాలనీలో నలుగురికి వీటిని అందించారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ కుష్టు నిర్మూలనకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ వ్యాధిని తొలిదశలోనే గుర్తించి మందులు వాడితే పూర్తిగా నివారించొచ్చన్నారు. కుష్టువ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. శరీరంపై స్పర్శలేని తెల్లని మచ్చలను గుర్తిస్తే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎం.వీరాజమ్మ, బి.లక్ష్మణబాబుకు వాకర్లను, సువార్తమ్మ, ఎన్.పోలమ్మలకు హ్యాండ్ స్టిక్‌లను పంపిణీ చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఒలు శివకుమార్, ఈశ్వరరావు, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు వాకర్స్, స్టిక్స్ అందిస్తున్న డాక్టర్ వసుంధర

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. స్థానిక వరహాల య్యపేటలోని యాసలపు సూర్యారావు భవనంలో జరిగిన యుటిఎఫ్ కార్యవర్గ సమావేశంలో పలువురు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్ అమలు చేసిన వారికే ఓటు వేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంఎస్‌సి. మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బి.జాన్ కెనడి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే తాళ్లరేవు మండలంలో ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్‌ను యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నీలపల్లిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి. నాగమణి మాట్లా డారు. ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వారం రోజులలో సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని సిఎం జగన్ నిలబెట్టుకోలేదన్నారు. ఓట్ ఫర్ ఒపిఎస్ నినాదాన్ని ఉద్యోగుల్లోకి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ అధ్యక్షుడు ఎం.తాతారావు, మండల గౌరవధ్యక్షులు గోపి సత్యనారాయణ, నాయకులు మొండి వీరబాబు, ఎం.గంగాధరవర్మ, కాశి కరుణ పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE.
NARASARAOPET. PALNADU Dist.
OS. NO. 192/2018
BETWEEN:-
అడ్డా రమాదేవి మరియు ఇతరులు ....పిటిషనర్స్
AND
జక్కా వీరాంజమ్మ మరియ ఇతరులు....రెస్పాండెంట్స్.
పై నెంబర్ పిటిషన్ నందు R.11 అయిన కంపెర్ల రమేష్ చంద్ర ఆదిత్యకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వులు మేరకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ది.01-03-2024 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ శ్రీ కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలువుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.
R11) కొంపెర్ల రమేష్ చంద్ర ఆదిత్య, S/o సత్యనారాయణ (లేట్) D.No. 3-144, వేలంపేట్, తురంగి పోస్ట్, కాకినాడ, కాకినాడ జిల్లా.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా ది. 01-03-2024.
ఇట్లు.
పి చక్రపాణి,పిటిషనర్, తరపు న్యాయవాది,
కేబీఆర్ కాంప్లెక్స్, స్టేషన్ రోడ్,
నరసరావుపేట, పల్నాడు జిల్లా,
Cell.No. 9885644203.

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AND SESSIONS JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL : KAKINADA
M.V.O.P. No. 156/2021
Between:
P. RAMACHANDRA RAJU ...Petitioner
and
P. YEDUKONDALU AND OTHERS ...Respondents
2nd Respondent :
Niru Jogi Padma, W/o. Chanti, D.No. 7-7-16, Water Tank Street, Sattireddy Peta, Peddapuram.
పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంట్‌కు శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం ది. 16-02-2024 సం॥రం తేదీన వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదాకు మీరు ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.
(By Court Order)
R. రాజలింగేశ్వరరావు, అడ్వకేట్
డో.నెం. 68-8-15/12, అశోక్ నగర్, కాకినాడ. సెల్: 9885955334

దస్తావేజులు పోయినవి
నా క్లయింట్లు అయిన పూర్వం తూర్పుగోదావరిజిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, బ్యాంకుపేట, డోరునెం. 19-4-23రు కాపురస్తులు కోన (లేటు) వెంకటరమణ గారి భార్య 1) కోన అరుణకుమారి, వీరి కుమారుడు 2) కోన ప్రసన్న కుమార్, యీ1వ వారి కుమార్తెలు 3) బడుగు నవ్యకళ 4) అయిత తులసి గార్లు నలుగురు నాకు యిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింట్లులో 1వ వారికి భర్తగారున్నూ, 2, 3, 4 వార్లకు తండ్రిగారున్నూ అయిన కోన (లేటు) వెంకటరమణ గారికి వారి తండ్రి గారైన కోన ఫకీరు గారున్నూ, మరియు వారి సోదరుడైన కోన సుదర్శనరావు గారున్నూ కలిసి వార్ల తాలూకు జాయింటు అనిర్దిష్టం 2/3వ వంతు హక్కు ఆస్తిని కోన (లేటు) వెంకటరమణ గారికి ఒదులుకుంటూ వారి పేరన ది. 03-07-1995వ సం॥రం॥ తేదీని హక్కువిడుదల దస్తావేజును వ్రాయించి కాకినాడ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వపుస్తకం, దస్తావేజునెం. 4189/1995 రుగా రిజిస్ట్రీ కాబడిన హక్కు విడుదల దస్తావేజు ఒరిజినల్సు మరియు సదరు దస్తావేజు లింకు దస్తావేజు నెం.1783/1995రుగా రిజిష్టీ కాబడిన పారీఖత్తు దస్తావేజు డ్యూప్లికేటు కాపీ యొక్క ఒరిజినల్సూ తీసుకుని ది. 28-01-2024వ సం॥రం॥ తేదీని మా క్లయింట్లులో 1వ వారైన కోన అరుణ కుమారి గారు ఇంటి వద్ద నుండి కాకినాడ రామారావుపేట, సుబ్బయ్య హోటల్ దగ్గరలో గల యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుకు లోను నిమిత్తము వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎంత వెతికిననూ దొరకలేదు అని మా క్లయింట్సు తెలియజేసినారు. కావున ఎవరికైనా సదరు దస్తావేజులు దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలదు.
పిల్లి శేషరావు, అడ్వకేటు
కాకినాడ, సెల్: 9949147926